"మధురమైన పిల్లలూ - మీరు రాజఋషులు, మీరు రాజ్యాన్ని పొందేందుకు పురుషార్థం చేయాలి, దానితోపాటు దైవీ గుణాలను కూడా తప్పకుండా ధారణ చేయాలి"

ప్రశ్న:- ఉత్తమ పురుషులుగా అయ్యేందుకు పురుషార్థం ఏమిటి? ఏ విషయం పట్ల చాలా అటెన్షన్ ఉండాలి?

జవాబు:- ఉత్తమ పురుషులుగా అవ్వాలంటే చదువుపై ఎప్పుడూ అలగకూడదు. చదువుకు గొడవలు, కొట్లాటలతో సంబంధం లేదు. బాగా చదువుకున్నట్లయితే నవాబులుగా అవుతారు... అందుకే సదా మీ ఉన్నతి గురించి ఆలోచన ఉండాలి. నడవడిక పట్ల చాలా అటెన్షన్ ఉండాలి. దేవతల వలె అవ్వాలంటే నడవడిక చాలా రాయల్ గా ఉండాలి. చాలా-చాలా మధురంగా అవ్వాలి. నోటి నుండి ఎలాంటి మాటలు వెలువడాలంటే, అవి అందరికీ మధురముగా అనిపించాలి, ఎవ్వరికీ దుఃఖం కలగకూడదు.

ఓం శాంతి. మధురాతి-మధురమైన ఆత్మిక పిల్లలకు తండ్రి కూర్చొని అర్థం చేయిస్తారు మరియు అడుగుతారు - మీ బుద్ధి ఎక్కడ నిలిచి ఉంది? మనుష్యుల బుద్ధి భ్రమిస్తుంది, ఒకసారి ఒక దగ్గర, ఇంకో సారి ఇంకో దగ్గర భ్రమిస్తుంది. తండ్రి అర్థం చేయిస్తారు - మీ బుద్ధి భ్రమించడం ఆగిపోవాలి. బుద్ధిని ఒక చోట నిలపండి. అనంతమైన తండ్రినే స్మృతి చేయండి. ఇప్పుడు ప్రపంచం అంతా తమోప్రధానంగా ఉందని ఆత్మిక పిల్లలకు తెలుసు. ఆత్మలే నంబరువారు పురుషార్థం అనుసారంగా సతోప్రధానంగా ఉండేవారు. ఇప్పుడు తమోప్రధానంగా అయ్యారు, కావున తండ్రి అంటారు - సతోప్రధానంగా అవ్వాలి కావున మీ బుద్ధిని తండ్రితో జోడించండి. ఇప్పుడు తిరిగి వెళ్ళాలి. మనం తిరిగి ఇంటికి వెళ్ళాలని ఇంకెవరికీ కూడా తెలియదు. పిల్లలూ, తండ్రినైన నన్ను స్మృతి చేయండి అన్న డైరెక్షన్ లభించేవారు కూడా ఇంకెవరూ ఉండరు. ఎంత సహజమైన విషయాన్ని అర్థం చేయిస్తారు. కేవలం తండ్రిని స్మృతి చేసినట్లయితే మీ వికర్మలు వినాశనమవుతాయి, ఇంకెవరూ ఈ విధంగా అర్థం చేయించలేరు, తండ్రే ఈ విధంగా అర్థం చేయిస్తారు. ఎవరిలోకైతే వీరు ప్రవేశించారో, వారు కూడా వింటారు. పతితుల నుండి పావనులుగా అయ్యేందుకు మరియు దానిపై నడిచేందుకు అన్నింటికన్నా మంచి మతము తండ్రి ఇస్తారు. బాబా అంటారు - పిల్లలూ, మీరే సతోప్రధానంగా ఉండేవారు, ఇప్పుడు మళ్ళీ అలా తయారవ్వాలి. మీరే ఆది సనాతన దేవీ-దేవతా ధర్మానికి చెందినవారు, ఆ తర్వాత 84 జన్మలను అనుభవించి గవ్వ సమానంగా అయిపోయారు. మీరు వజ్రతుల్యంగా ఉండేవారు, ఇప్పుడు మళ్ళీ అలా తయారవ్వాలి. బాబా చాలా సింపుల్ విషయాన్ని వినిపిస్తారు - స్వయాన్ని ఆత్మగా భావించండి. ఆత్మలే తిరిగి వెళ్ళాలి, శరీరాలైతే వెళ్ళవు. తండ్రి వద్దకు సంతోషంగా వెళ్ళాలి. తండ్రి ఏ శ్రీమతాన్ని అయితే ఇస్తారో, దానితోనే మీరు శ్రేష్ఠంగా అవుతారు. పవిత్ర ఆత్మలు మూల వతనంలోకి వెళ్ళి, మళ్ళీ వచ్చినప్పుడు కొత్త శరీరాన్ని తీసుకుంటారు. ఈ నిశ్చయమైతే ఉంది కదా, కావున ఇక అదే తపన ఉండాలి. దైవీ గుణాలను కూడా ధారణ చేయాలి. తద్వారా ఎంతో లాభం కలుగుతుంది. విద్యార్థులు ఎవరైతే బాగా చదువుకుంటారో, వారే ఉన్నత పదవిని పొందుతారు. ఇది కూడా చదువే. మీరు కల్పకల్పమూ ఇలాగే చదువుతారు. తండ్రి కూడా కల్పకల్పమూ ఇలాగే చదివిస్తారు. ఏ సమయమైతే గడిచిపోయిందో, అది డ్రామా. డ్రామా అనుసారంగానే తండ్రి మరియు పిల్లల పాత్ర నడిచింది. బాబా సరైన సలహానే ఇస్తారు కదా. బాబా, మేము మిమ్మల్ని ఘడియ-ఘడియ మర్చిపోతున్నాము అని పిల్లలు అంటారు. ఇవే మాయా తుఫానులు. మాయ దీపాన్ని ఆర్పివేస్తుంది. తండ్రిని జ్యోతి అని కూడా అంటారు, అలాగే సర్వశక్తివంతుడైన అథారిటీ అని కూడా అంటారు. వేద-శాస్త్రాలు ఏవైతే ఉన్నాయో వాటన్నింటి సారాన్ని తెలియజేస్తారు. వారు నాలెడ్జ్ ఫుల్, సృష్టి ఆదిమధ్యాంతాల రహస్యాన్ని అర్థం చేయిస్తారు. నేను పిల్లలకు అర్థం చేయిస్తాను అని ఈ బ్రహ్మా బాబా కూడా అంటారు. నేను పిల్లలైన మీకు అర్థం చేయిస్తాను అని తండ్రి అంటారు. అందులో ఈ బ్రహ్మా కూడా కలుస్తారు. ఇందులో తికమకపడే విషయమేమీ లేదు. ఇది చాలా సహజమైన రాజయోగము. మీరు రాజఋషులు, ఋషి అని పవిత్రమైన ఆత్మను అనడం జరుగుతుంది. మీ వంటి ఋషులు ఇంకెవరూ ఉండరు. ఆత్మనే ఋషి అని అనడం జరుగుతుంది. శరీరాన్ని అలా అనరు. ఆత్మయే ఋషి, రాజఋషి. రాజ్యాన్ని ఎక్కడి నుండి తీసుకుంటారు? తండ్రి నుండి. కావున పిల్లలైన మీకు ఎంత సంతోషం ఉండాలి. మనం శివబాబా నుండి రాజ్య భాగ్యాన్ని తీసుకుంటున్నాము. మీరు విశ్వాధిపతులుగా ఉండేవారు, మళ్ళీ పునర్జన్మలను తీసుకుంటూ-తీసుకుంటూ కిందకు దిగుతూ వచ్చారు అని తండ్రి స్మృతిని ఇప్పిస్తున్నారు. దేవతల చిత్రాలు కూడా ఉన్నాయి. మనుష్యులు జ్యోతి జ్యోతిలో కలిసిపోయింది అని భావిస్తారు. ఇప్పుడు తండ్రి అర్థం చేయించారు - ఒక్క మనిషి జ్యోతి కూడా జ్యోతిలో కలవదు. ఎవ్వరూ కూడా ముక్తి-జీవన్ముక్తులను పొందలేరు. కావున రోజంతా పిల్లలలో ఆలోచన నడుస్తూ ఉండాలి. ఎంతగా స్మృతిలో ఉంటారో,

అంతగా సంతోషం కలుగుతుంది. చదువు చదివించేవారు ఎవరో చూడండి. శ్రీకృష్ణుడిని లార్డ్ కృష్ణ అని కూడా అంటారు. భగవంతుడిని ఎప్పుడూ లార్డ్ అని అనరు. వారిని గాడ్ ఫాదర్ అనే అంటారు. వారు హెవెన్లీ గాడ్ ఫాదర్. ఆ హెవెన్లీ గాడ్ ఫాదర్ యే హెవెన్ అనగా దైవీ రాజధానిని స్థాపన చేస్తున్నారని ఇప్పుడు మీ మనసుకు అనిపిస్తుంది. సత్యయుగములో ఇంకే ధర్మమూ ఉండేది కాదు. ఈ దేవతల చిత్రాలే ఉన్నాయి, వారినే ఆది సనాతన దేవీ-దేవతలు అని అంటారు. వారు విశ్వాధిపతులుగా ఉండేవారు. వారిని సత్యయుగము వారు అని అంటారు, మీరు సంగమయుగము వారు. బాబా మనల్ని ధర్మయుక్తముగా తయారుచేస్తున్నారని మీకు తెలుసు. మీరు ధర్మయుక్తముగా అవుతూ ఉంటారు. వికారులను అధర్మయుక్తమైనవారు అని అంటారు. ఈ దేవతలు పవిత్రమైనవారు. వారికి పవిత్రతా ప్రకాశాన్నే చూపించారు. అధర్మయుక్తమైనవారు అనగా ఒక్క అడుగు కూడా ధర్మయుక్తంగా ఉండదు. శివాలయం నుండి దిగజారి వేశ్యాలయంలోకి వచ్చేస్తారు. ఎప్పటివరకైతే - తండ్రి హెవెన్లీ గాడ్ ఫాదర్ అని మీరు వారికి తండ్రి పరిచయాన్ని పూర్తిగా ఇవ్వరో, అప్పటివరకు ఈ విషయాలను కొత్తవారు ఎవరూ అర్థం చేసుకోలేరు. హెవెన్ మరియు హెల్ అని జంట పదాలు ఉన్నాయి. సుఖము మరియు దుఃఖము, స్వర్గము మరియు నరకము ఉన్నాయి. భారత్ లో సుఖము ఉండేదని, ఇప్పుడు దుఃఖము ఉందని, మళ్ళీ తండ్రి వచ్చి సుఖాన్ని ఇస్తారని మీకు తెలుసు. ఇప్పుడు దుఃఖపు సమయం అంతమవ్వనున్నది. బాబా పిల్లల కొరకు సుఖపు కానుకను తీసుకొస్తారు. వారు అందరికీ సుఖాన్ని ఇస్తారు అందుకే వారిని అందరూ ఆరాధిస్తారు. సాధు-సన్యాసులు కూడా తపస్య చేస్తారు, వారికి కూడా ఏదో ఒక ఆశ తప్పకుండా ఉంటుంది. సత్యయుగములో ఇటువంటి విషయమేదీ లేదు. అక్కడ ఇతర ధర్మాలవారు ఎవరూ ఉండరు. ఇప్పుడు మీరు కొత్త ప్రపంచంలోకి వెళ్ళేందుకు పురుషార్థము చేస్తున్నారు. అది సుఖధామమని, ఇంకొకటి శాంతిధామమని, ఇది దుఃఖధామమని మీకు తెలుసు. ఇప్పుడు మీరు సంగమములో ఉన్నారు, ఉత్తమ పురుషులుగా అయ్యేందుకు పురుషార్థము చేస్తున్నారు. పురుషార్థం చాలా బాగా చేయాలి. చదువుపై ఎప్పుడూ అలగకూడదు. ఎవరితోనైనా మనస్పర్థలు వస్తే, చదువును విడిచిపెట్టకూడదు. చదువుకు గొడవలు, కొట్లాటలతో సంబంధము లేదు. బాగా చదువుకుంటే నవాబులుగా అవుతారు... గొడవపడుతూ, కొట్లాడుకుంటూ ఉంటే నవాబులుగా ఎలా అవుతారు, అప్పుడిక నడవడిక తమోప్రధానంగా అయిపోతుంది. ప్రతి ఒక్కరూ తమ ఉన్నతి గురించి ఆలోచించాలి. తండ్రి అంటారు - ఓ ఆత్మల్లారా, తండ్రిని స్మృతి చేసినట్లయితే వికర్మలు వినాశనమవుతాయి మరియు దైవీ గుణాలు కూడా ధారణ అవుతాయి. ఒకవేళ లక్ష్మీ-నారాయణులుగా అవ్వాలనుకుంటే, తండ్రే కదా వారిని ఆ విధంగా తయారుచేసారు. మీరే రాజ్యం చేసేవారు అని తండ్రి అంటారు. ఇప్పుడు మళ్ళీ మీరే ఆ విధంగా తయారవ్వాలి. రాజయోగాన్ని తండ్రి సంగమయుగంలోనే నేర్పిస్తారు. మీరు కల్ప-కల్పమూ ఈ విధంగా తయారవుతారు. ఎల్లప్పుడూ కలియుగమే నడుస్తూ ఉంటుందని కాదు. కలియుగం తర్వాత సత్యయుగం... ఈ చక్రం తప్పకుండా తిరుగుతుంది. సత్యయుగములో మనుష్యులు తక్కువగా ఉండేవారు, ఇప్పుడు మళ్ళీ తప్పకుండా తక్కువ అవ్వాలి. ఇవి సహజముగా అర్థం చేసుకోవలసిన విషయాలు. గతించిన కథను వినిపిస్తారు. ఇది చిన్నని కథ. వాస్తవానికి ఇది పెద్దదే కానీ అర్థం చేసుకోవడానికి చిన్నది. 84 జన్మల రహస్యం ఉంది. ఇది ఇంతకుముందు మీకు కూడా తెలియదు, మనం చదువుతున్నాము అని ఇప్పుడు మీరు అర్థం చేసుకున్నారు. ఇది సంగమయుగపు చదువు. ఇప్పుడు డ్రామా చక్రము తిరిగి వచ్చింది, మళ్ళీ సత్యయుగము నుండి మొదలుకొని ఇది ప్రారంభమవుతుంది. ఈ పాత సృష్టి మారనున్నది. కలియుగీ అడవి వినాశనమవుతుంది, ఆ తర్వాత సత్యయుగీ పుష్పాల తోట వస్తుంది. పుష్పాలు అని దైవీ గుణాల కలవారినే అంటారు. ముల్లు అని అసురీ గుణాల కలవారిని అంటారు. నాలో ఏ అవగుణము లేదు కదా అని మిమ్మల్ని మీరు చూసుకోవాలి. ఇప్పుడు మనం దేవతలుగా అయ్యేందుకు యోగ్యులుగా అవుతున్నాము కావున దైవీ గుణాలను తప్పకుండా ధారణ చేయాల్సి ఉంటుంది. తండ్రి టీచర్ గా, సద్గురువుగా అయి వస్తారు కావున స్వభావాన్ని తప్పకుండా తీర్చిదిద్దుకోవలసి ఉంటుంది. అందరి స్వభావము పాడైపోయింది అని మనుష్యులు అంటారు. కానీ మంచి స్వభావము అని దేనినంటారో - ఇది కూడా తెలియదు. మీరు ఏమని అర్థం చేయించవచ్చు అంటే - ఈ దేవతల స్వభావము బాగుండేది కదా. వీరు ఎప్పుడూ ఎవ్వరికీ దుఃఖమిచ్చేవారు కాదు. ఎవరిదైనా నడవడిక బాగుంటే - వీరు దేవత వలె ఉన్నారు, వీరి మాటలు ఎంత మధురంగా ఉన్నాయి అని అంటారు. తండ్రి అంటారు - నేను మిమ్మల్ని దేవతలుగా తయారుచేస్తాను కావున మీరు చాలా మధురంగా అవ్వాల్సి ఉంటుంది. దైవీ గుణాలను ధారణ చేయాలి. ఎవరు ఎలా ఉంటే, అలాగే తయారుచేస్తారు. మీరందరూ టీచర్లుగా అవ్వాలి. టీచర్ పిల్లలు టీచర్లు. మీరు పాండవ సైన్యము కదా. మార్గదర్శకులు పని - అందరికీ మార్గాన్ని చూపించడము. దైవీ గుణాలను ధారణ చేయాలి. గృహస్థ వ్యవహారములో కూడా ఉండాలి. ఇంట్లో కూడా సేవ చేయవచ్చు. ఎవరు వస్తే వారికి టీచ్ చేస్తూ ఉంటారు (చదివిస్తూ ఉంటారు), ఎంతోమంది తమ వద్ద గీతా పాఠశాలలను తెరిచి అనేకులకు సేవ చేస్తూ ఉంటారు. అంతేకానీ ఇక్కడికి వచ్చి కూర్చుండిపోవడం కాదు. కన్యలకైతే ఇది చాలా

సహజము. నెల, రెండు నెలలు తిరిగి, మళ్ళీ ఇంటికి వెళ్ళవచ్చు. ఇంటిని సన్యసించకూడదు. మీకు ఇంటి నుండి పిలుపు వస్తే వెళ్తారు, మిమ్మల్ని ఆపడం జరుగదు. ఇందులో నష్టము (లోటు) కలిగే విషయమేదీ లేదు. ఇంకా ఉత్సాహము వస్తుంది, మేము కూడా ఇప్పుడు వివేకవంతులుగా అయ్యాము అని. ఇంటివారిని కూడా తమ సమానంగా తయారుచేసి తమతోపాటు తీసుకువెళ్తారు. ఎంతోమంది ఇంట్లో ఉంటూ కూడా సేవ చేస్తారు, కావున వారు తెలివైనవారిగా అవుతారు.

తండ్రి ముఖ్యమైన విషయాన్ని అర్థం చేయిస్తారు - స్వయాన్ని ఆత్మగా భావించండి మరియు తండ్రినైన నన్ను స్మృతి చేయండి. మీ ఉన్నతిని చేసుకోవాలి. ఇక్కడ ఉండేవారి కన్నా ఇంట్లో ఉండేవారి యొక్క ఉన్నతి ఎక్కువగా జరుగుతుంది. ఇంటికి వెళ్ళకండి అని మిమ్మల్ని ఎప్పుడూ ఆపడం జరగదు. వారి కళ్యాణము కూడా చేయాలి. ఎవరికైతే కళ్యాణం చేసే అలవాటు ఏర్పడుతుందో, వారు నిలవలేరు. జ్ఞానము మరియు యోగము పూర్తిగా ఉన్నట్లయితే ఎవరూ అవమానపర్చలేరు. యోగం సరిగ్గా లేకపోతే మాయ కూడా చెంపదెబ్బ వేస్తుంది. కావున ఇంట్లో, గృహస్థంలో ఉంటూ కమల పుష్ప సమానంగా తప్పకుండా పవిత్రంగా అవ్వాలి. కావాలంటే ఇంట్లో కూడా ఉండండి అని బాబా స్వేచ్ఛను ఇస్తారు. అందరూ ఇక్కడకు వచ్చి ఎలా ఉంటారు. ఎంత మంది అయితే వస్తారో వారి కొరకు అన్ని ఇళ్ళు మొదలైనవి తయారుచేయాల్సి ఉంటుంది. కల్పక్రితం ఏదైతే జరిగిందో, అది రిపీట్ అవుతూ ఉంటుంది. పిల్లలు కూడా వృద్ధిని పొందుతూ ఉంటారు. డ్రామాలో లేకుండా ఏమీ జరుగదు. ఈ యుద్ధాలు మొదలైనవేవైతే జరుగుతాయో - ఇంతమంది మనుష్యులు ఎవరైతే మరణిస్తారో, ఇదంతా డ్రామాలో నిశ్చయించబడి ఉంది. ఏదైతే గతించిందో, అది మళ్ళీ రిపీట్ అవుతుంది. ఏదైతే కల్ప-కల్పమూ అర్థం చేయించానో, అదే ఇప్పుడు కూడా అర్థం చేయిస్తాను. మనుష్యులు ఏమి భావించినా కానీ, నా పాత్ర ఏదైతే నిశ్చయించబడి ఉందో, అదే పాత్రను అభినయిస్తాను. డ్రామాలో తక్కువ-ఎక్కువ అవ్వదు. ఏదైతే కల్పక్రితం చదివారో, అదే మళ్ళీ చదువుతారు. ప్రతి ఒక్కరి నడవడిక ద్వారా - వీరు ఏమి చదువుతున్నారు, ఏ పదవిని పొందుతారు అన్నది సాక్షాత్కారం కూడా జరుగుతూ ఉంటుంది. మంచి సేవ చేస్తూ అకస్మాత్తుగా ఏదైనా యాక్సిడెంట్ జరిగితే, వారు వెళ్ళి మంచి కులంలో జన్మ తీసుకుంటారు, ఎంతో సుఖంగా ఉంటారు. ఎంత ఎక్కువమందికి సుఖాన్ని ఇస్తారో, అంతటి సుఖం వారికి కూడా లభిస్తుంది. ఈ సంపాదన ఎప్పటికీ పోదు. ఎక్కడైతే విజయం ఉంటుందో, వారికి సత్యయుగములో అక్కడ జన్మ లభిస్తుంది. అనేకులకు సుఖాన్ని ఇచ్చినట్లయితే, నోట్లో బంగారు చెంచా లభిస్తుంది. అంతకన్నా తక్కువ సుఖమిచ్చి ఉంటే వెండి చెంచా లభిస్తుంది, అంతకన్నా తక్కువైతే ఇత్తడి చెంచా లభిస్తుంది. మన యోగము ఎంత ఉంది అనేది అర్థమవుతుంది కదా. రాజు, రాణి, ప్రజలు అందరూ తయారవ్వనున్నారు. బాగా చదవకపోతే, దైవీ గుణాలను ధారణ చేయకపోతే పదవి తగ్గిపోతుంది. మంచి కర్మలు మరియు చెడు కర్మలు తప్పకుండా మన ఎదురుగా వస్తాయి. నేను ఎంతవరకూ సేవ చేస్తున్నాను అన్నది ఆత్మకు తెలుసు. ఒకవేళ ఇప్పుడు శరీరము విడిచిపెడితే ఏ పదవిని పొందుతాము! ఇప్పుడు మీరు చదువుకొని బాగుపడుతున్నారు. కొందరు పాడైపోతారు కూడా, అప్పుడు - వారి భాగ్యములో లేదు అని అంటారు. బాబా ఎంత ఉన్నతంగా తయారుచేస్తారు! ప్రభువు ఇంటి నుండి ఎవరూ ఖాళీగా వెళ్ళకూడదు. ఇప్పుడు ప్రభువు మీ సమ్ముఖంలో ఉన్నారు. ఎవరికైనా మీరు రెండు మాటలు వినిపించినా కానీ, వారు కూడా తప్పకుండా ప్రజలలోకి వస్తారు. దేవీ-దేవతా ధర్మం వారు ఇప్పటివరకూ వస్తూ ఉంటారు. కానీ ఇప్పుడు పతితులుగా ఉన్న కారణముగా స్వయాన్ని హిందువులుగా పిలిపించుకుంటారు. బాబా వద్ద ఏ విధముగా జ్ఞానం ఉందో, అలాగే మీ బుద్ధిలోనూ ఈ జ్ఞానం ఉంది. తండ్రి జ్ఞానసాగరుడు. ఈ చరిత్ర-భౌగోళికము ఎలా రిపీట్ అవుతుందో తెలియజేస్తారు. టీచర్లు కూడా విద్యార్థుల చదువు ద్వారా - వారు ఎన్ని మార్కులతో పాస్ అవుతారు అన్నది తెలుసుకుంటారు. ప్రతి ఒక్కరికీ ఎవరికి వారికి తెలుస్తుంది. కొందరు దైవీ గుణాలలో అపరిపక్వంగా ఉన్నారు, కొందరు యోగంలో అపరిపక్వంగా ఉన్నారు, కొందరు జ్ఞానంలో అపరిపక్వంగా ఉన్నారు. అపరిపక్వంగా ఉంటే ఫెయిల్ అయిపోతారు. ఈరోజు అపరిపక్వంగా ఉన్నారు, రేపు పక్కాగా అవ్వలేరు అని కూడా కాదు. త్వరత్వరగా ముందుకు వెళ్తూ ఉంటారు. మేము అక్కడక్కడా ఫెయిల్ అవుతున్నాము, ఫలానావారు మా కన్నా తెలివైనవారిగా ఉన్నారు అని వారు స్వయం కూడా అనుభవం చేస్తారు, అప్పుడు వారు నేర్చుకొని తెలివైనవారిగా కూడా అవ్వవచ్చు. ఒకవేళ దేహాభిమానం ఉన్నట్లయితే ఇంకేమి నేర్చుకోగలరు. నేను ఆత్మను అన్నది పూర్తిగా పక్కా చేసుకోండి. తండ్రి స్మృతిని ఇప్పించారు. తండ్రి అంటారు - నన్ను స్మృతి చేసినట్లయితే వికర్మలు వినాశనమవుతాయి మరియు దైవీ గుణాలు ధారణ అవుతాయి. నేను ఎంతవరకూ యోగ్యునిగా అయ్యాను అని మీ నాడిని చూసుకోవాలి.

ఇప్పుడు మీరు సృష్టి ఆదిమధ్యాంతాల జ్ఞానాన్ని పొందుతున్నారు. ఈ రాజయోగ జ్ఞానాన్ని తండ్రి తప్ప ఇంకెవరూ

నేర్పించలేరు. పిల్లలు నేర్చుకుంటూ ఉంటారు. మా కులానికి చెందిన బ్రాహ్మణులు ఎంతమంది ఉన్నారు అని పిల్లలు అడుగుతారు. ఇది పూర్తిగా ఎలా తెలుస్తుంది. వారు వస్తూ-వెళ్తూ ఉంటారు. ఇప్పుడు కొత్త-కొత్తవారు కూడా వెలువడుతూ ఉంటారు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. తమ స్వభావాన్ని దైవీగా తయారుచేసుకోవాలి, దైవీ గుణాలను ధారణ చేసి స్వ కళ్యాణాన్ని మరియు సర్వుల కళ్యాణాన్ని చేయాలి. అందరికీ సుఖాన్ని ఇవ్వాలి.

2. సతోప్రధానంగా అయ్యేందుకు బుద్ధిని ఒక్క తండ్రితో జోడించాలి. బుద్ధిని భ్రమింపజేయకూడదు. తండ్రి సమానంగా టీచర్ గా అయి అందరికీ సరైన మార్గాన్ని చూపించాలి.

వరదానము:- నడుస్తూ-తిరుగుతూ తమ ద్వారా అష్ట శక్తుల కిరణాలను అనుభవం చేయించే ఫరిశ్తా రూప భవ

చాలా ఖరీదైన, విలువైన, మచ్చలేని వజ్రము ఏదైతే ఉంటుందో, దానిని లైట్ కి ఎదురుగా పెట్టినట్లయితే రకరకాల రంగులు కనిపిస్తాయి. అదే విధంగా ఎప్పుడైతే మీరు ఫరిశ్తా రూపముగా అవుతారో, అప్పుడు మీ ద్వారా నడుస్తూ-తిరుగుతూ అష్ట శక్తుల కిరణాల అనుభూతి కలుగుతుంది. మీ ద్వారా కొందరికి సహన శక్తి యొక్క ఫీలింగ్ కలుగుతుంది, కొందరికి నిర్ణయ శక్తి యొక్క ఫీలింగ్ కలుగుతుంది, ఒకరి నుండి ఒక శక్తి, ఇంకొకరి నుండి ఇంకేవో శక్తుల ఫీలింగ్ కలుగుతుంది.

స్లోగన్:- ఎవరి యొక్క ప్రతి కర్మ సర్వులకు ప్రేరణ ఇచ్చేదిగా ఉంటుందో, అదే ప్రత్యక్ష ప్రమాణము.

జనవరి 2024 అవ్యక్త మాసం కొరకు విశేష పురుషార్థానికి సంబంధించిన పాయింట్లు

ఈ జనవరి మాసంలో విశేషంగా సైలెన్స్ ను అనుభూతి చేసేందుకు మరియు బ్రహ్మాబాబా సమానంగా డబుల్ లైట్ ఫరిశ్తాగా అయ్యేందుకు పురుషార్థము యొక్క పాయింట్లను మురళి కింద రాస్తున్నాము. ఈ పాయింట్లే జనవరి మాసములోని పత్రపుష్పములో కూడా ఉంటాయి. దయచేసి బ్రహ్మా వత్సలందరూ దీని అనుసారంగా అటెన్షన్ పెట్టి ప్రతి రోజు ఏకాంతంలో కూర్చుని తక్కువలో తక్కువ 10 నిమిషాలు అవ్యక్త సైలెన్స్ ను తప్పకుండా అనుభవం చేయండి మరియు పూర్తి రోజంతా డబుల్ లైట్ ఫరిశ్తా స్థితిలో ఉంటూ తమ శ్రేష్ఠ సంకల్పాల ద్వారా, సూచనల ద్వారా కార్య-వ్యవహారాలను చేస్తూ తమ సేవా స్థానాలను సూక్ష్మవతనముగా తయారుచేయండి, మధ్యమధ్యలో పరస్పరం కలుసుకుని ఈ పాయింట్లపై లోతైన ఆత్మిక సంభాషణ చేస్తూ అనుభవాల ఇచ్చిపుచ్చుకోవడాన్ని కూడా చేయండి. ఈ డబుల్ లైట్ స్థితి మరియు సైలెన్స్ యొక్క లోతైన అనుభూతియే మనందరినీ పరమాత్మ ప్రత్యక్షతకు నిమిత్తులుగా చేస్తుంది.

అవ్యక్త సైలెన్స్ ద్వారా డబుల్ లైట్ ఫరిశ్తా స్థితిని అనుభవము చెయ్యండి

సంగమయుగము యొక్క విశేషమైన శక్తి - సైలెన్స్ శక్తి, సైలెన్స్ లో ఉండటం ద్వారా డబుల్ లైట్ ఫరిశ్తా స్థితి సహజంగా తయారవుతుంది. ఈ స్థితిలో ఎటువంటి కార్య భారము ఉండదు, దీని కోసం కర్మలు చేస్తూ మధ్యమధ్యలో నిరాకారీ మరియు ఫరిశ్తా స్వరూపము యొక్క డ్రిల్ ను చేస్తూ ఉండండి. బ్రాహ్మాబాబాను సాకార రూపములో చూసారు కదా, వారు సదా డబుల్ లైట్ గా ఉండేవారు. సైలెన్స్ స్థితి ద్వారా క్షణంలో పిల్లలను దృష్టితో అతీత అనుభూతిని చేయించారు. ఈ విధంగా ఫాలో ఫాదర్ చేసినట్లయితే సహజంగానే బాబా సమానంగా అయిపోతారు.